## బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు న్యాయం



వర్ధన్నపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే రైతులకు న్యాయం జరిగింది. కాంగ్రెస్ హయాంలో సాగునీరు, విద్యుత్ లేక పంటలు పండక ఇబ్బందులు పడ్డాం. పంటలు కూడా సరిగా సాగు చేసుకోలేకపోయాం. దీనివల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డాం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే సీఎం కేసీఆర్ సాగునీరు, కరెంటు, రైతుబంధు ఇస్తాండు. రైతుబీమా సౌకర్యం కల్పించిండు. దీనివల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నది. కాంగ్రెస్ నాయకులు కరెంటు వద్దు, రైతుబంధు వద్దని మాట్లాడడం విడ్డూరంగా ఉన్నది. రైతులు కాంగ్రెస్‌ను ఎప్పటికీ నమ్మరు. రైతులంతా బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ సార్‌కే మద్దతుగా ఉంటరు.

***- తూళ్ల యాకయ్య, రైతు, ఇల్లంద, వర్ధన్నపేట మండలం***

## కాంగ్రెస్ వద్దు.. కరెంటు కష్టాలు వద్దు



పర్వతగిరి: సీఎం కేసీఆర్ 24గంటలు మెరుగైన కరెంటు ఇస్తుంటే ఓర్వలేక.. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలు కరెంటు ఇస్తామని, రైతులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో రాత్రి పూట కరెంటు సరఫరాతో రైతులమంతా అనేక కష్టాలు పడ్డాం. కరెంటు కష్టాలు మళ్లీ రాకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రావద్దు. అన్నదాత మనసెరిగిన సీఎం కేసీఆర్ సారు. హ్యాట్రిక్ సాధించిన తర్వాత బీఆర్ఎస్ పరిపాలనలో మరిన్ని పథకాలను అందిస్తారు. అందుకే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాం. ధరణి తీసేస్తే రైతులంతా భూమి పంచాయితీలతో ఆగమాగమైతరు. ధరణితో రైతు భూమికి భద్రత ఏర్పడింది.

***- కొల్లూరి రవి, రైతు, జమాల్‌పురం, పర్వతగిరి మండలం***






భీమారంలోని ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో అరూరి కవిత

## అరూరి గెలుపు కోసం చర్చిలో ప్రార్థనలు

హసన్‌పర్తి/మకొండ, నవంబర్ 26:నగరంలోని గ్రేటర్ 55 డివిజన్ భీమారంలో ఆర్‌సీఎం చర్చి, ఇండియన్ పెంతెకోస్త్, లివింగ్ ఏజెంటీస్ చర్చిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం ఆయన సతీమణి కవిత ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవెనలు అందించారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ 55 డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, ఎర్రగట్టు గుట్ట ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాయకంటి సుధాకర్, గ్రామ అధ్యక్షుడు రాయికంటి సురేశ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. మడికొండతో పాటు పలు గ్రామాల్లోని చర్చిల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి, దీవెనలు అందించారు. అంతకుముందు 46వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు ఆవాల రాధికరెడ్డి, మునిగాల సరోజన, జక్కుల రజిత, వెంకటేశ్వర్లు, సిరంగి సునీల్ కుమార్, డివిజన్ నాయకులు బొల్లికొండ వినోద్, అటికం రవీందర్, మనీంద్రనాథ్ పాల్గొన్నారు.



అరూరిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి కవిత

## గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

పర్వతగిరి/మడికొండ, నవంబర్ 26: ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కేంద్ర పోలీస్ బలగాలు ఆదివారం గ్రామాల్లో కవాతు నిర్వహించాయి. పర్వతగిరి మండలం చింతనెక్కొండ, ఏనుగల్లు, పర్వతగిరి గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. పర్వతగిరి ఎస్సై వీరభద్రరావు, పోలీస్ బృందం, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తరాలపల్లి, కడిపికొండ గ్రామాల్లో ఆదివారం ఎస్సై రాజబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు గురికావొద్దని సూచించారు.



చింతనెక్కొండలో కవాతు



మడికొండ: కేంద్ర బలగాల కవాతు



హసన్‌పర్తి: అర్వపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి చౌరస్తాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# 'అరూరి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కారు గుర్తుకు ఓటు వేయాలి

### ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట, నవంబర్ 26: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఆదివారం ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు. నమూనా ఈవీఎంను తీసుకువెళ్లి కారుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి వివరాలతో రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు పంచారు. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించడంతోపాటు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఏవిధంగా లాభం జరుగుతుందనేది తెలియజేశారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే వర్ధన్నపేట పట్టణం, గ్రామాలు ఎంతో ప్రగతి సాధిస్తాయని చెప్పారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, రైతుసమితి మండల కన్వీనర్ అల్లమనేని మోహన్‌రావు, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పార్టీ జిల్లా నాయకుల సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పులి శ్రీను, లక్ష్మణ్, ప్రశాంత్, శ్రీనివాస్, రాంచందర్, రమేశ్, వీరేందర్ పాల్గొన్నారు.



వర్ధన్నపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

### అర్వపల్లిలో..

హసన్‌పర్తి: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం మండలంలోని అర్వపల్లిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరగోని రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకుడు అరూరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీ కుమార్, సర్పంచ్ తగరం జెన్నయ్య, మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కేలాల్, ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, బూత్ కన్వీనర్ రాజు, హరీశ్, పరమేశ్, లక్ష్మణ్, బాబునాథం, మహిళలు పాల్గొన్నారు.

### పర్వతగిరి మండలంలో..

పర్వతగిరి: అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. లక్ష ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్ సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్‌గౌడ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, వివేక్, కొల్లూరి రవి, పోలింగ్ బూత్ కన్వీనర్లు, 100 ఓట్ల ఇన్‌చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఇట్యాల హరికృష్ణ

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

### వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ

కాశీబుగ్గ, నవంబర్ 26: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని, కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం 3వ డివిజన్‌లోని పైడిపల్లిలో 12వ బూత్ కన్వీనర్ జన్ను సారంగపాణి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని తెలిపారు. విలీన గ్రామాల్లో ఎమ్మెల్యే అరూరి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జన్ను అనిల్‌కుమార్, ఇట్యాల శిరిషా సతీశ్, జన్ను కరుణాకర్, ల్యాదెల్ల రమేశ్‌పాల్, జన్ను కృష్ణ, గడ్డం రమేశ్, జన్ను రమేశ్ మహారాజ్, సంపత్, యుగేందర్, ఆదాం, సంజీవ, సదయ్య, సతీష్, అనిల్ పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సులోచనా సారయ్య

## కేసీఆర్ బీమా పేద ప్రజలకు ఎంతో ధీమా

### 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచనా సారయ్య

కాశీబుగ్గ, నవంబర్ 26: సీఎం కేసీఆర్ పేదల శ్రేయస్సు కోసం బీమా సదుపాయం కల్పించడంతో ఎంతో ధీమాగా ఉంటుందని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటీ సులోచనా సారయ్య అన్నారు. ఆదివారం 14వ డివిజన్‌లోని సాయిగణేశ్‌కాలనీ, బాలాజీనగర్, ఏనుమాముల, రెడ్డిపాలెం, కాల్‌మార్క్సనగర్, ఇందిరమ్మకాలనీలలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విలీన గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు అరూరిని ఆదరించాలని కోరారు. పేదల కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అరూరి గెలుపు ఖాయమని తెలిసి, కాంగ్రెస్, బీజేపీలు బేజారవుతున్నాయని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహా, ఇన్‌చార్జిలు మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, ఊకంటి వనంరెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.